నరకాసురుడు రాజులనందరినీ ఓడించి, ప్రజలను హింసించి, స్త్రీలను చెరబట్టి ఇంద్రలోకాన్ని కూడా జయించాలన్న కోరికతో, దండెత్తి వెళ్ళాడు. దేవత

# సత్యభామ

## ఇల్లిందల సరస్వతీదేవి




లను నానాబాధలు పెట్టాడు. ఇంద్రలోకాన్ని కొల్లగొట్టి దేవతలు పరమ భాగ్యముగా భావించే అదితి కర్ణకుండలాలనూ, వరుణచ్ఛత్రాన్ని, మణిపర్వతాన్ని హరించాడు.

ఇంద్రలోకమంతా పాడుపడిపోయింది. భయార్తుడైన ఇంద్రుడు, నరకాసురుని వధించి శిష్టసంరక్షణ చేయవలసిందని శ్రీకృష్ణుని ప్రార్థించాడు. అష్టమహిషులతో సరస సల్లాపాలాడుతూ ఉద్యానవన విహారాలు సలుపుతున్న శ్రీకృష్ణుడు అతడి మొరాలకించి, బయలుదేరబోతున్నాడు.

అంతలో సత్యభామ హంసనడకలతో ఆయనను సమీపించింది. "నిశాచరులను చెండాడే మీ పరాక్రమాన్నీ, ప్రావీణ్యాన్నీ కన్నులారజూడ వేడుకగా ఉన్నది. నేనూ వస్తాను. కరుణించి, నన్ను మీ వెంటగొనిపొం"డని వేడుకొన్నది. యుద్ధ భూమిలో ప్రాణేశ్వరుడి ప్రతాపోన్నతిని కన్నులపండువుగా చూచివచ్చి, సపత్నులకందరికీ చెప్పి, మనసార కీర్తించుకొన కోరికగా ఉన్నదని తన కౌతుకాన్ని వెల్లడించింది సత్యభామ.

ఆమె మాటలకు శ్రీకృష్ణుడు పకపక నవ్వాడు. యుద్ధ భూమి అంటే ఏమనుకున్నదో సత్య అనుకున్నాడు. "పూదోటలో కమ్మని పూలతావి నాఘ్రాణిస్తూ, కలహంస సారసకా



**మీ కలలను నిజం చేసుకోండి**




మీరు ఊహించని మరియు ప్రణాళికాబద్ధమైన వ్యయాలను తీర్చేందుకు మీకవసరమైన ఆర్థిక సహాయాన్ని ఆంధ్రాబ్యాంక్ అందిస్తోంది. మీ కలల సౌధాన్ని నిర్మించుకోండి, మీ బిడ్డను చదివించండి. కొత్తకారు కొనండి ఇక జీవితంలోని సౌఖ్యాలను అందుకోండి... సులభంగా లభించే, సునాయాసంగా చెల్లించదగు స్వల్ప వడ్డీ రుణాలతో!

వీటి కోసం కూడా మా ప్రత్యేక రుణాలు పొందండి: • గృహనిర్మాణరుణాలు • పింఛనుదార్లకు రుణాలు • కారు రుణాలు • వ్యక్తిగత రుణాలు

ఆంధ్రాబ్యాంక్ ANDHRA BANK
(భారత ప్రభుత్వ సంస్థ)
ప్రధాన కార్యాలయం : డా. పట్టాభి భవన్, సైఫాబాద్, హైదరాబాద్ - 500 004.




సారాల ఒడ్డున కహ్లారకుసుమసంఘాలను వీక్షిస్తూ నూత్నలతవలె ఉన్న నీవు ఎక్కడ-రాక్షస సైన్య దళాలతోను, భీషణకుంభీంద్ర సమూహాలతోనూ, శూలఖడ్గాది సాధనాలతోనూ, సైనికులధివసించిన ఆశ్వికదళాలతోనూ నిండి ఉండే రణరంగ మెక్కడ? నీవు ప్రత్యక్షంగా చూచి, తాళలేవు. అంతఃపుర ములో చెలులమధ్య-హంసతూలికా తల్పము మీద కూర్చుండి వినోదకాలక్షేపము చేయదగిన సుకుమారివి. నేను మూడు చిటికెలలో దానవుణ్ణి సంహరించి తిరిగి వస్తా'' నని వాసుదేవుడు ఆమెను వారింపజూశాడు.

కాని సత్యభామ అంతమాత్రాన ఆగిపోయేది కాదు. ''అది రణరంగమయితేనేమి? ఆ వైరి దాన వుడు అయితేనేమి? నేను యుద్ధ భూమికి వచ్చి తీరవలసినదే! మీ బాహు దుర్గములమాటున ఉన్నంతవరకూ, నేను భయపడనవసరములేదు కదా!'' అని వేడుకొన్నది. తుదకు ఆమె కోరికను శ్రీకృష్ణుడు సాదరముగా మన్నించవలసిన వాడ యినాడు.

సత్యభామా సమేతుడయిన శ్రీకృష్ణుడు గరుడ వాహనారూఢుడై, ఆకాశమార్గాన పయనించి ప్రాగ్జ్యోతిషపురము చేరుకొని, శత్రువులను చెండా డుతుండగా, అసురబాణ మొకటి ఏమరుపాటున ఉన్న మురారికి తాకింది. దానికి ఆయన వెంటనే మూర్ఛిల్లాడు. సత్యభామ అతడిని సేదదేర్చి, విశ్రాంతి తీసుకోవలసినదని వేడుకొని-కదన కుతూహలముకొద్దీ లేచి నిలువబడ్డది. మాట వరు సకు శ్రీకృష్ణుడు తన చేతిలో ఉన్న బాణాసనాన్ని ఆమెచేతికిచ్చాడు. విలాసంగా.

అనేకమంది దుష్టులను సంహరించి, శత్రుగ ర్వాన్ని అణచిన ఆ విల్లంబు చేతబట్టగానే సత్యా దేవికి ఎక్కడలేని బలమూ వచ్చినట్లయింది. ధైర్య ముతో పయిటకొంగు నడుముకు చెక్కుకొని, ముందడుగు వేసింది. నారి సంధించి బాణాన్ని వద లింది. నారి సంధించేటప్పుడు ఆమె చేతి బంగారుగాజుల గలగలలు శింజినీరవముతో కలిసి వింత ధ్వనిని కలిగించాయి. రోషావేశముతో ఎరుపె క్కిన చెంపలు కర్ణాభరణాలలోని మణుల కాంతితో మెరసిపోసాగాయి. వీరశృంగార భయరౌద్ర విస్మ యాలు ఆపాద మస్తకమూ వెల్లువలై పారగా శ్రీకృష్ణుని సరసంపురాణి అయిన సత్యభామాదేవి నరకాసురునితో భయంకర యుద్ధము చేయనా రంభించింది. అసురులకు తమ నెదిరిస్తున్న శత్రువు ఎవరయినదీ పరికించి చూసే వ్యవధానము లేకపో యింది. బాణవృష్టి నిలుపులేకుండా సాగిపోతు న్నది. దానవులు కుప్పగా కూలి పోతున్నారు. నర కాసురుడికి శ్రీకృష్ణుని మూర్ఛిల్లచేసిన సంతోషము కొంచెమయినా మిగులలేదు.

ఆ యుద్ధ సమయములో శరపరంపరలతో దానవులను హతము చేస్తున్న సత్యభామ చూపరు లకు ముచ్చట గొలిపింది. ఆమె చేతిలోని విల్లు ఇంద్రధనుస్సు గాను, ఆమె ప్రక్కగా ఉన్న శ్రీకృ ష్ణుడు మేఘముగాను- సత్యభామ విద్యుల్లత వలెను కనబడ్డారు: రథముమీద నిలబడి బాణా లను సంధించే సత్యాదేవి ముఖబింబము రవి బింబమువలె కనబడ్డది. ఆమె పైటకొంగు ధూమకే తువులా చూపట్టింది.

మూర్ఛనుండి తేరుకొని, విశ్రాంతి తీసు కొంటున్న శ్రీకృష్ణుడు ఆమెను చూచినకొద్దీ విస్మ యాంబుధిలో మునిగిపోతున్నాడు.

సత్యభామ! పురుషులను చూడగానే చాటుకు మరలే స్వభావము కలది. నిర్భయముగా పతితో రణరంగానికి రావటమూ, విల్లు సంధించటమూ ఎంత ఆశ్చర్యముగా ఉన్నది! ఆమెను, సరాలలో ముత్యాలు సరిగా గ్రుచ్చలేని లలితాంగిగా మాత్రమే ఇంతకాలమూ శ్రీకృష్ణుడు భావించాడు. ఆమె విల్లును ఏవిధంగా సంధించగలిగిందో ఆయ నకు అర్థముకాలేదు. కాగా-''చిలుకకు పద్యము చెప్పటానికే అలసిపోయే సత్యభామ అస్త్రమంత్రా లను ఎప్పుడు పఠించింది? అసలు-వీణనయినా చక్కగా పట్టుకోలేని సత్య ఈ బాణాసనాన్ని ఎట్టా పట్టుకో గలిగిందబ్బా! ఇంత కాలమునుండీ ఈమెను పతిచాటు పడతిగా మాత్రమే ఊహించానే! నా హృదయాంతరాళములో చొచ్చి-ప్రేమను రగిల్చి, చిలిపితనాన్ని లేపి, సరసంపుట లుకలలో సేదదీర్చి భోగరసైకలోలునిగా చేసి నన్ను మురిపించి తాను మురిసిపోయిన ప్రేయసి గానే ఈమెను భావించానే! అసమానమయిన ఈమె శక్తిసామర్థ్యాలను తెలిసికొనే అవకాశము ఇంతవరకూ కలుగలేదే! నా భాగ్యవశముచేత ఇప్పుడా అవకాశము వెదకుకొంటూ వచ్చింది.'' అనుకొంటూ పట్టరాని ఆనందముతో పడకమీద నుండి లేచాడు. ఇనుమడించిన రోషావేశముతో శత్రుసంహారము చేశాడు. ఆ విజయోత్సాహముతో రుక్మిణీదేవి కోరికపైన చేయించిన మణికౌస్తుభాన్ని యుద్ధానంతరము రుక్మిణీదేవికి ఇవ్వదలచిన అపూ ర్వమైన కానుకను సత్యభామాదేవికి ప్రేమతో ఇచ్చి ''సత్యా! ఈ విజయము నీదే సుమా!' అన్నాడు.

సత్యభామాదేవి హృదయము ఆ కానుకతో నిండు చంద్రునిగన్న సముద్రమువలె పరవళ్ళు త్రొక్కింది. తన రణకౌశలాన్ని పతి ఎదుట ప్రద ర్శించగలగినందుకు కాక- దాని నతడు గుర్తించి నందుకు ఆమె వివశురాలయిపోయింది.

నరకాసుర వధానంతరము మూడులోకాల వారూ టపాకాయలు కాల్చి దీపమాలికలతో తమ గృహాల నలంకరించుకొని పండుగ చేసుకొన్నారు. ఆ విధముగా ఈనాటికీ భారతీయులు ఏ దేశ ములో ఉన్నా పండుగ చేసుకొంటూనే ఉన్నారు. కాని లోకకంటకుడయిన నరకాసురుడు సంహ రింపబడినందుకే కాకుండా పరాక్రమశాలిని అయిన సత్యభామాదేవి రణరంగాన నిలిచి యుద్ధము చేయగలిగినందుకు కూడా స్త్రీలు దీపా వళి పండుగ చేసుకోవాలి. మహిళాసంఘాలు ఉత్స వాలు జరపాలి. వాస్తవానికి ఆ విజయము సత్యభా మాదేవిదయితే మహిళలదికాదా!

(రచనాకాలం 1950)

మీ కలలను నిజం చేసుకోండి
మీరు ఊహించని మరియు ప్రణాళికాబద్ధమైన వ్యయాలను తీర్చేందుకు మీకవసరమైన ఆర్థిక సహాయాన్ని ఆంధ్రాబ్యాంక్ అందిస్తోంది. మీ కలల సౌధాన్ని నిర్మించుకోండి, మీ బిడ్డను చదివించండి. కొత్తకారు కొనండి ఇక జీవితంలోని సౌఖ్యాలను అందుకోండి...
సులభంగా లభించే, సునాయాసంగా చెల్లించదగు స్వల్ప వడ్డీ రుణాలతో!
వీటి కోసం కూడా మా ప్రత్యేక రుణాలు పొందండి: • గృహనిర్మాణరుణాలు • విద్యారుణాలు • కారు రుణాలు • వ్యక్తిగత రుణాలు
ఆంధ్రాబ్యాంక్ ANDHRA BANK
(భారత ప్రభుత్వ సంస్థ)
ప్రధాన కార్యాలయం : డా. పట్టాభి భవన్, సైఫాబాద్, హైదరాబాద్ - 500 004.
సేవలలో ప్రథమం - బ్యాంకింగ్‌లో ఉత్తమం